సాహితీస్రవంతి

సీరియల్

ముక్తి

శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య

పూర్వకథ

వెంకటాద్రి తాను చేయని నేరానికి జైలుశిక్ష అనుభవించి బయట పడ్డాడు. అతని శిక్షకు కారకులైన బాబూరావుమీదా చూపించిన ప్రలోభాల్ని తిరస్కరించి వెంకటాద్రి రిక్షాతొక్కుతూ నీతిగా బ్రతుకుతున్నాడు. బాబూరావుమీదా అతనికి రిక్షా లేకుండా చేస్తే, వెంకటాద్రి మిత్రుడు రత్నం అతనికి సహాయపడటానికి ప్రయత్నిస్తున్నాడు.

వెంకటాద్రి బావమరిది అప్పారావుకు నీతీ, అవినీతీ అనే పట్టింపులు లేవు. కాని అక్కా, బావల మీద అమితమైన అనురాగం. కాని తాను అధర్మంగా సంపాయించిన డబ్బు వారు తీసుకోరు

పల్లెటూరి మనిషిని చెరుపగిస్తున్న సమయంలో అప్పారావు బాబూరావు కళ్ళపడ్డాడు. అతణ్ణి బెదరించి తన ముఠాలో చేర్చుకొన్నాడు రంగనాయకిని, అప్పారావును ఒక సముద్రతీర గ్రామానికి పనిమీద పంపాడు బాబూరావు. వాళ్ళక్కడ నుండి ఒక చిన్న సూట్‌కేసును తీసుకువచ్చి బాబూరావుకు అప్పగిస్తారు. తెల్లవారిన తర్వాత అప్పారావు ఇంటికి వెళ్తాడు. వెంకటాద్రికి పనికుదిరిందన్న వార్తవిన్నాడు

వెంకటాద్రి నడుస్తూనే నిట్టూర్చాడు. ఆయన మనసులో ఎదో బాధవుంది. అవి ఆయనను ఒక్కొక్కప్పుడు ఎందుకూ కొరగానివాణ్ణిగా చేస్తూ బ్రతుకుతున్నాయి. ఆ క్షోభ ఏమిటో ఎవరికీ తెలీదు. ఆయన ఎప్పుడూ చాలా మంచిగానే వుంటాడు, అయినా వుండి వుండి ఎందుకో అనవసరంగా చీకాకు పడుతూ వుంటాడు. అప్పుడు అందర్నీ పిలిచి ఏ కారణమూ లేకపోయినా చీవాట్లుపెడి గోలచేస్తాడు. ఈ కొద్ది రోజులుగా వెంకటాద్రి ఆయనను కొంతవరకు అర్థం చేసుకున్నాడనే చెప్పవచ్చు.

వెంకటాద్రి ఆఫీసు చెప్పేసరికి లోపల ఏదో గొడవ జరుగుతున్నది. ఎవరినో లోపల చీవాట్లు పెడుతున్నాడాయన. చివరకు "ఈ వెంకటాద్రి ఎక్కడుడు" అంటూ బెల్లు మ్రోగించేసు.

వెంకటాద్రి త్వరత్వరగా లోపలికెళ్ళి నిలబడ్డాడు. ఆయన అవతలి మనిషితో "ఇవాళికి యితని కిచ్చి పంపించండి...మళ్ళీ యిలా ఎప్పుడూ జరక్కుండా చూసుకోండి" అని చెప్పాడు.

అవతలి వ్యక్తి కొద్దిగా ఆశ్చర్యంతో "ఇతన్ని పంపించనా?" అన్నాడు.

"అవునండీ...ఇతన్నే పంపించమంటున్నాను, నేను తెలుగులోనేగా చెబుతున్నాను? అర్థం కావడంలేదూ?" అన్నాడాయన మళ్ళీ ఎదురుగా.

"సరే! అలాగేనండి" అంటూ ఆయన వెంకటాద్రివంక తిరిగి "నాతో రా పనిపుంది" అని చెప్పి తన వెంట తీసుకుపోయాడు.

తర్వాత డబ్బుతో నిండిన ఒక సంచిని అతని చేతికిచ్చి "ఇదుగో డబ్బు...ఇందులో రొమ్మిదివేల రూపాయ లున్నాయి. నువ్వు లెక్కపెట్టనక్కర్లేదు. ఇదిగో ఈ కాయితాలూనూ వుంచుకో" అని పాత పూళ్ళో ఒక అడ్రసు గుర్తులు చెప్పి "అక్కడ వీటిని యిచ్చు...వాళ్ళు ఈ కాయితాలమీద సంతకాలు చేసి యిస్తారు, వాటిని తీసుకుని... జాగ్రత్త సుమా...ముందు డబ్బు యిచ్చుకు. ఈ కాయితాలు ముందుగా యిచ్చు... అర్థమయిందా?" అన్నాడు.

వెంకటాద్రి చేతులు కంపించాయి. అంత డబ్బును గురించి అతడు వినడంకూడా యిదే మొదటిసారి. ఆ సంచీ అందుకుని వంకలో పుంచుకోగానే వొంట్లోనుంచి వొణుకు పుట్టుకు వచ్చింది.

కొద్దిగా వొణుకుతున్న గొంతుకతో "ఇంతడబ్బుతో నే నెంచుకు బాబుగారూ? మీరు వెళ్ళగూడదా?" అని అడిగాడు.

ఆయన విసుగుతో "నాకింత కన్నా పెద్ద పనులే వున్నాయిస్తేమీ! నేను పరో చోటికి యింతకన్నా యెక్కువడబ్బే తీసుకుపోవాలి. రెంటికీ లంగరందదు. అందుకే యీ గొడవ వంకా ... నువ్వు వెళ్ళరా ... జాగ్రత్తగా మాత్రం వుండు... ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా పీకెలమీద కొస్తుంది. అసలే రోజులు బాగులేవు..." అన్నాడు.

వెంకటాద్రి అతిజాగ్రత్తగా నడవటం ప్రారంభించాడు. పైన సూర్యబింబం నిప్పులు చెరుగుతున్నది. చిటచిట లాడుతున్నది ఎండ. నాలి బిగించింది. ఎక్కడా అకలిన కదలటం లేదు.

వెంకటాద్రికి తన మూపుమీద కొన్ని టన్నుల బరువుంచినట్టు అనుభూతి కలుగుతున్నది. పెద్ద కొండను శరీర కష్టంచేసి నడుములగొట్టి వచ్చిన వాడిలా అయాసంతో, బరువుగా పూరి పీలుస్తూ నడుస్తున్నాడు. వొళ్ళంతా చెమటబుట్టింది. చెయ్యి ఆకోలు సంచి బరువుకు వచ్చుబడిపోతున్నట్టున్నది.

కనుచూపుమేరలో రత్నం జాడ రిక్షా తొక్కుతుంటూ వస్తూ కనిపించనగానే అతనికి ప్రాణం లేచివచ్చింది. తడి ఆరిపోతున్న గొంతుకతో అతను పెద్దగా పిలిచాడు. రత్నం తల త్రిప్పి చూసి దగ్గరగా వచ్చాడు.

వెంకటాద్రి రిక్షాలో ఎక్కి కూర్చుని రత్నంతో 'ఇదుగో ఈ సంచిలో డబ్బుంది, పనిపేలు. పాతపూళ్ళో ఎవరికో యిమ్మని పంపించాడు' అన్నాడు.

రత్నం యీలపేసి "ఆరె బాపోరే! పది పేలే...నన్నొక్కసారి పట్టుకోనివ్వవయ్యా ఆ సంచిని" అన్నాడు.

వెంకటాద్రి తోలు సంచి అతని చేతికిచ్చాడు. అతడు దాన్ని పుచ్చుకుని చూసి "ఏది బరువుగా లేదే అసలు...అబ్బే! అన్నీ కాయితాలు...ఏం లాభంలేదు ... ఇదుగో తీసుకో. వెళ్ళిపోదాం పూళ్లోకి. అప్పారావుకు గురించి నీకు బాలా చెప్పాలి...." అంటూ సంచి మళ్ళీ వెంకటాద్రి చేతికిచ్చి రిక్షా తొక్కడం ప్రారంభించాడు. రివ్వున పాత బస్తీవైపు సాగిపోయింది రిక్షా.

అతడు తిరిగి తన యజమానిని చూసే సరికి అయన బల్లమీద చేతులు ఆనించుకుని కూర్చునివుండి ఏదో ఆలోచిస్తున్నాడు. వెంకటాద్రి లోపల యివ్వవలసిన కాయితాలు యిచ్చేసి సింగ్‌దోసు తెచ్చుకుని ఆయన గదిలోకి వెళ్ళాడు. అయన తలఎత్తి 'ఏమి'టన్నట్టు చూశాడు.

వెంకటాద్రి "పూళ్లో తెళ్ళి డబ్బు యిచ్చేసి కాయితాలు పట్టుకొచ్చేశానండీ" అని చెప్పాడు. ఆయన తలపూపి "ఓహో! గుడ్" అని పూరుకున్నాడు.

వెంకటాద్రి వరండాలోకి వెళ్ళి స్టూలుమీద కూర్చున్నాడు. రత్నం అతనితో అంతకు ముందు మామూల సంభాషణంలో "బాబు చాలా మంచి వాడు. నీ కిచ్చిందిగా వుంటే డబ్బుకుగు. తప్పకుండా యిస్తాడు, నువ్వేమీ అనుమానించకు ... నీ కిచ్చేది మాత్రం ఎంత? పేకాటలో కూర్చుంటే ఒక్క ఆటలో చేతులు మారేంతకూడా వుండదు..." అని చెప్పాడు.

వెంకటాద్రికి జానా రోజున చూసిన దృశ్యం గుర్తుకు వచ్చింది. గుండ్రని బల్లచుట్టూ పీటెలుమీదనుండి కూర్చుని, సిగరెట్లు లాగుతూ, పేకముక్కలు సర్దుకుంటూ మాట్లాడుకుంటూ వుంటారు. అంతలో ఎవరో ఆట చూపిస్తారు, త్వరత్వరగా నోట్లు చేతులు మారుతాయి.

తలుపు తెరుచుకొని అయన చిరాకుగా ఇవతలికివాగానే వెంకటాద్రి లేచినిలబడ్డాడు. ఆయన వాకిట్లోకి నడుస్తూ వుండగా అతడు వెనకనే నడుస్తూ "బాబుగారూ! ఇంటిదగ్గర యిబ్బందిగా వుంది. కొంచెం..." అంటూ వుండగా ఆయన నడుస్తూనే "ఏమిటా యిబ్బందీ" అని అడిగాడు.

"నేను పనిదొరక్క ఇన్నాళ్ళు యిబ్బంది పడ్డాను కదండీ. పైగా మూయిల్లో వాళ్ళకు ప్రసవమయ్యే రోజులు..." అన్నాడు వెంకటాద్రి.

ఆయన లోపలికి వినిపించేట్లు ఎవరి కోసమో కేకవేసి ఆ వ్యక్తిరాగానే "ఇతనికి ఎబ్బ కావాలిట సంతకం చేయించుకుని యిచ్చి పంపండి..." అని చెప్పి వెళ్ళిపోయాడు.

వెంకటాద్రి కొద్ది నిముషాల తర్వాత అయిదు, పదిరూపాయల నోట్లు చేతిలోవుంచుకుని తృప్తిగా నిట్టూర్చి యింటి ముఖం పట్టాడు.

అతనింటికి వెళ్ళేసరికి పెద్దగందరగోళం జరుగుతున్నది. అక్కా, తమ్ముడూ పిచ్చి బుర్రలు పడుతున్నారు. పంచ్రమ్మ కోసంగా "ఇదంతా గొప్ప అనుకోంటున్నావేమో. నాకివన్నీ గిట్టవు. "అంటున్నది. అప్పారావు గుమ్మాని కానుకుని నిలబడి వున్నాడు. అతనిముఖం ఎర్రగా కందగడ్డలా వుంది. ముసలమ్మ ఒకమూల కూర్చుని వుంది చిట్టిబాబు ఎక్కడికి అడుగుపెట్టాలో అతని అలికిడి ఏమి పనిపెంచుతుందో లేదు.

వెంకటాద్రి చేతిలో నోట్లు బంద్రమ్మకు అందించి "ఇవి పుంచుకోవమ్మా... "అని ఒక్క క్షణం ఆగి అప్పారావు వంకచూసి "ఏమిటిప్పుడు?... ఏమయింది?" అని అడిగాడు.

చంద్రమ్మ లేచి ఆయాసంతో వగర్చుతూ "ఈ మిడిమేలపు వాడితో యిక వేగలేం దయా!" అన్నది.

వెంకటాద్రి "అసలు సంగతి చెప్పవేం?" అని అడిగాడు మళ్ళీ.

చంద్రమ్మకు హాలత్తున కళ్లుచెమర్చాయి. "గొప్ప అనుకున్నాడో ఏమో! ఆ గూట్లో యాభై రూపాయలుంచి వెళ్ళాట్ట మొన్న... ఇవ్వాళ మాటాను నేను, ఆ చింతాలు చెప్పినది. వీటి రీలలన్నీ దాగుడే లక్షణా చెక్కడా పున్నట్టులేవు." అంటూ తమ్ముడి వంక తిరిగి "ఎన్ని ఆశలు పెట్టుకున్నామురా నీ మీద! ఒక్కగా నొక్క తమ్ముడివి అని ఎన్నికలలు కన్నామురా...లక్షణమైన పిల్లను చూసి ముడిపెట్టి హాయిగా పిల్లా పాపలో

(మిగతా 4 వ పేజీలో)

జవాబురాని-ప్రశ్న

— శ్రీ శ్రీ

అదికాదు, నాకు తెలియకడుగుతున్నాను
ఏమిటీ ఘోరం?
అబద్ధాలు ప్రకటించడానికి
అలవాటు పడిపోయిన – కాదు
అంకితం అయిపోయిన
ఓ దుర్వార్తా పత్రికలారా? చెప్పండి
ఈ వార్త నిజమేనా?

(బహుశా నిజమే అనుకోవాలి. అప్పుడప్పుడో భయంకర సత్యం ప్రకటిస్తారు: అప్పుడే మీ అబద్ధాలకు విలువ)

సిమెంటునే మారుపేరు ధరించిన
ఇసకతో నిర్మించబడిన
వంతెనలాంటి ప్రభుత్వమా
ఏమిటీ ఘోరం
అని నిన్నడిగి ఏం లాభం
నిద్రపో హాయిగా
వృక్షమా, జుక్షమా, ద్విపక్షమా
బదులు చెప్పండర్రా మీరైనా
జవాబు లేదు
గాలి మూగిదయిపోయింది
పాట బూడిదయిపోయింది.
వయస్సు సగం తీరకముందే
అంతరించిన ప్రజాకవి
నశిస్సు సగం చేరకముందే
అస్తమించిన ప్రజాకవి
మరి కనిపించడా?
కోకిలవలె పాడించే కలధ్వని
రేసరివలె గర్జించే రణధ్వని
ఇక వినిపించదా?
ధనిమూల తీరాలకు
చేరువగా విహరిస్తూ
జీవనాడి స్పందించే
రుధిర మధువులందించే
యువకవి లోక ప్రతినిధి
నవభావామృత రసఝరి
కవితాసతి నొసట నిత్య
రస గంగాధర తిలకం
సమకాలిక సమస్తలకు
స్వప్నస్వాటిక ఫలకం
నడినింగి మాయ మయాడా
మన మిత్రుడు
కవితా పుత్రుడు
కనన క్షత్రుడు
సకల జగన్మిత్రుడు!

సానుభూతి

రచన: వై. హరిప్రసాద్

క్యూలో నిలబడి టికెట్లు తీసుకున్న ప్రయాణీకులంతా బస్ ఎక్కగానే తాను ఎక్కిన పోర్ మూలకు కండక్టరు.

"కండక్టర్‌బాబ్: మీ కయ్యే టికెట్ ధర కన్నా అదనంగా చెల్లిస్తాము. నిలుచునైనా ఉంటాము మమ్మల్ని ఎక్కించుకోండి."

అని సీట్లుదొరకని ప్రయాణీకులంతా ఒక్కుమ్మడిగా అడిగారు.

"క్షమించండి. ఓ నర్లు నియమించిన టికెట్లుకన్నా ఒక్కటిగూడా అధికంగా ఇవ్వగూడదని మాకో నిబంధన విధించారు. మీరు చూస్తూనే ఉన్నారుగదా క్యూలో ఉన్నవారంతా దరికి వరుసగా ఇస్తూ వచ్చాను. ప్రతిస్టాప్ వద్దా సూపర్‌వైజర్స్ ఉంటారు. ఓవర్‌లోడ్ లాంటి పొరబాట్లుచేస్తే మా ఉద్యోగం పోవడమే గాకుండా జైల్లోగూడ కూర్చోవాల్సొస్తుంది. మిమ్మల్నిలా నిరాశపరచినందుకు నేను మరీ మరీ చింతిస్తున్నాను," అని విజిల్ ఊదాడు. డ్రయివర్ బస్సును స్టార్ చేశాడు. చేరవలసినగమ్యం చాలా దూరం కావడాన అతి వేగంతో దూసుకెళుతుంది. ఎక్స్‌ప్రెస్ బస్ సీట్లో స్థిమితంగా కూర్చొని ఇచ్చిన టికెట్ల డూప్లికేట్లన్నీ లెక్కచూసు కున్నాడు కండక్టర్. తరువాత ప్రయాణీకు లందరిని లెక్కపెట్టుకున్నాడు. టిక్కెట్లెన్ని రాశాడో అందరే వున్నారు ప్రయాణీకులు. వారివద్ద చార్జీలు వసూలు చేయటం ప్రారంభించాడు.

డ్రయివర్‌కి వెనుక వరుసలో ఎడమ ప్రక్కన పెరిగిన గడ్డం, తైలసంస్కారంలేని క్రాపు. డబ్బు వాసన బాగా లేవు ముఖంచూడక కాయితరంగును మారిన బట్టలతో పీక్కుపోయిన పంజలు, లోతుకెళ్ళిన కనుగుడ్లతో కూర్చొనివున్న గోపాల్‌రావుకు చార్జీలు వసూలుచేస్తున్న కండక్టర్‌ని చూస్తుంటే గుండె విపరీతంగా స్పందించసాగింది. టికెట్ చార్జీకన్న అదనంగా చెల్లిస్తాము సీట్ యివ్వండమని ప్రాధేయపడిన ప్రయాణీకులకు కండక్టర్ చేసిన విన్నపాన్ని శ్రద్ధగా విన్నారతను. అప్పటి నుంచీ అతనిలో కంగారు, నిరాశ ఎక్కువైనాయి. చార్జీలు వసూలుచేసి జాగ్రత్తగా లెక్కపెట్టుకుంటూ లెదర్ బాగ్‌లో వేసుకుంటున్న కండక్టర్‌ని చూసి నప్పుడల్లా అతనిలో భయం అధికం కాసాగింది. ఒకవేళ అతను కనికరించకపోతే తన ఉనికి ఉద్యోగంకాస్తా పోతుందేమోనని అనుమానం కలుగ జొచ్చింది. తనదగ్గరకు కండక్టర్ వచ్చి చార్జీ అడిగితే ఏంచేయాలి అనే ప్రశ్న భయంకరంగా కళ్ళముందు ప్రత్యక్షమయ్యింది. కండక్టరు ఒక్క అడుగు ముందుకేసి ఒక్కో ప్రయాణీకుని దాటుకూ అతన్ని సమీపిస్తుంటే గుండెల మీదకొచ్చే పాదం వేస్తున్నట్లనిపించింది. ఫలితం తెలిసిన జేబులన్నీ తడుముకున్నాడు. ఎన్నిసార్లు జేబుల్లో చెయ్యిపెట్టినా ఆ కాగితమే తగులు కొంది చేతికి.

"మీరుసార్"

అంటూ చేయి ముందుకు జాపాడు కండక్టరు.

గుండె ఆగినంత పనయింది గోపాల్‌రావుకి. అయోమయంగా కండక్టర్ వంక చూశాడు.

"చార్జీ మాస్టారుగారూ"

అని అన్నాడు మరలా.

ఇక తప్పదన్నట్లు దడ దడలాడే గుండెలతో గజగజ వణికే చేతులతో జేబులోని కాగితాలు తీసి ఎవరేనా చూస్తున్నారేమోనని ప్రయాణీకులను చూసి కంగారుగా కండక్టర్ చేతిలో పుంచాడా కాగితాన్ని.

అతని విచిత్ర ప్రవర్తనకి ఆశ్చర్యపోయిన కండక్టరు అతనివేపు కొన్ని నిముషాలు చూసి మరల కాగితంవైపు చూచాడు మిగతా ప్రయాణీకులచద్ద చార్జీలు వసూలు చేసుకుని నేరుగా కండక్టరు సీట్‌వద్దకెళ్ళి కూర్చున్నాడు. కండక్టరు తన్నపై చూపిన ఆమాత్రం దయకి గుండె చిటపటచేసుకొని అగాధంగా స్థిమితంగా కూర్చున్నాడు గోపాల్‌రావు.

సీట్‌లో కూర్చున్న కండక్టరు గోపాల్‌రావు ఇచ్చిన కాగితం మడత విప్పాడు. తెలుగులో నీరాతో వ్రాయబడిన ఆ కాగితంలో ఇంగ్లీషులో టైప్ చేసిన ఇంకో కాగితముంది. తెలుగులోరాసున్న కాగితంపై దృష్టిని సారించాడు.

"మాస్టారుగారు నమస్కారములు.

నిజానికి మీకు నేను పూర్తిగా అపరిచయస్థుడిని. కాని, మీరు నా గాలని సానుభూతితో అర్థంచేసుకోవలసిన్రార్థించుచున్నాను

నేనత చేసుకుటుంబంలో పుట్టాను. ఎలాగో కష్టపడి పియుసి లో పాసుకాగానే ప్యాసయ్యాను.

ఎమ్.ఎ. ప్యాసై లెక్చరర్‌గా పోవాలను కున్న నేను పరిస్థితుల ప్రతికూలంవలన సెకండరీగ్రేడ్ ట్రయినింగ్‌కదవాల్సొచ్చింది. ట్రయినింగ్ ఫలితాలొచ్చేన మకునటిరోజ ననే, ఓ ప్యాన్సీషాపులో లెక్కలు వ్రాయగా వచ్చే అరవై రూపాయలతో మా కుటుంబాన్ని నడుపుకొస్తున్న మా నాన్నగారు చనిపోవటంతో, భారంగా నడుస్తున్న మా కుటుంబానికి పెద్ద అవరోధ మేర్పడింది. నేను ఉద్యోగం కొరకు తిరగని ఆఫీసు లేదు కోని వ్యక్తులులేరు. కానిఏమిలాభం? ఎక్కడికెళ్ళినా ఒక్కటే సమాధానం "ఖాళీల్లేవు" అలాంటి పరిస్థితుల్లో ఓ అపద్బాంధవుడు, అవును ఆపద సమయాల్లో ప్రతిఫలం పొందయినా సరే రక్షించే వారిని ఆపద్బాంధవులంటుంది కుత్సిత సమాజం. అందేకాదు మనల్ని అనమంటుంది. అలా అనని వారిని క్రూరంగా శిక్షిస్తుంది గూడాను.

అసలు విషయానికి వస్తాను. అంతా అంయోగా మాకు మిగిలిన నాలుగువందలు ఖరీదు

(మిగతా 4 వ పేజీలో)

తిలక్ సంస్మృతి

మల్లెపూవు

బాలాకాలం క్రిందటి సంగతి

తాడేపల్లిగూడెం వొచ్చి స్థిరపడినట్టు మిత్రుడు రంగధామ్ ఉత్తరం రాసినప్పుడు నేనెంతో ఆనందించేను. అప్పుడు నాకు ఆయూరు దగ్గర్లోవున్న తణుకు క్షేత్రం వొచ్చింది.

దాలగంగాధర్ తిలక్ మూలంగానే తణుకు గుర్తుకు రావడం.

ఆయన ఖరీదైన మనిషి. మంచి ఖరీదైన కళలూ, విలువైన పొయిటీల, రాయగలడు. ఒక చిత్రమైన జబ్బుతో ఆయన దాదాపు కుష్టుట్టు నే నన్నంతో విన్నాను.

ఆయన బొమ్మని ఒకసారి చూసేను. చాలా అందమైన మనిషని చెప్పి అనాదే అనుకున్నాను. అందమైన కళలు రాసే మనిషి అందంగా వుంటే అరోరకమైన క్వాలిటీకేనని మరి!

రంగధామ్ ఉత్తరం వొచ్చిం తర్వాత నేను తాడేపల్లిగూడెం వెళ్ళేను. నే నక్కడికి వొస్తున్నదైనం ఓ మిత్రుడిద్వారా తెలుసుకున్న రంగధామ్ ఆశ్చర్య పోలేదుట. నన్ను వెంటనే పోల్చేయటంతో కేకలుపెడిసేను. తేను సహవాసాలు మొగినసెంటనే నా మనస్సులోని కోరిక చెప్పేసేను. తాలగంగాధర తిలక్‌ని మనం తప్పకుండా కలుసుకోవాలని.

అభిమానపడిపోకే చేమిద్దరం తణుకు వెళ్లేం. తణుకు హోటర్లోనే వుండేవున్నారు. ఆరోజో తిలక్‌గార్ని తెలిసి మనిషంటూ లేరేమో! ఓ కిళ్ళీషాపులో సిగరెట్లు కొనుక్కుంటూ ఓ ఆసామిని తిలక్‌గారిల్లు కోసం వాకబు చేసేను.

తణుకులో టౌన్‌హాలుంది. టౌన్‌హాలు పక్కగా ఒక రోడ్డుంది. ఆ రోడ్డుకి కుడి వేపునున్న పెద్దయిల్లుదగ్గర చేమనిలుచుంటాం.

తాం ఇంటికి రాకముందు తమ యింటి గురించి గూడా నేను విన్నాను. సంపన్నుల లోగిలి ఎంత హుందాగా వుంటుందో నే నక్కడ చూసేను. మేము బయట తారట్లాడుచూంటగా ఓ పుత్రాయు వొచ్చి వివరా అడిగేసు, చెప్పేము. అతనెంతో ఆదరంగా మమ్మల్ని లోపలికి తీసుకెళ్ళాడు.

ఒక విశాలమైనగది. అందంగానూవున్నది. గది అంచున ముప్పైపైన మంచం. దీనిమీద పడుకూ, పాలపొంగులాటి దుప్పటీ. ఆనాడు ఆ మంచమ్మీదనున్న పుల్లెపూవు పేరే శ్రీ దాల గంగాధర తిలక్. తెల్లని ఛాయ మనోహరమైన రూపు. అంత తెల్లని మనిషి పురిత తెల్లని బట్టల్లో మెరిసిపోతూ మమ్మల్నాహ్వానించినప్పుడు నేను కొంచెం తడబడ్డాను.

వినయంగా కూర్చునేందుకు ప్రయత్నించేము. ఆయన ఆ ప్రయత్నాన్ని మనుపుగా మందలించేసు.

గదిలో పంకా తిరుగుతోంది. నా కెదురుగా ఓ కిటికీ వున్నది. ఆ కిటికీగుండా ఎంచక్కా వీధివేపు చూచుకోవచ్చు.

"పంచినీళ్లు తాగుతారా?" అన్నాడాయన.

తలూపేను, నీళ్ల తాగుతూ ఓపూటు ఆ గదినంతా కలయజూసేను.

ఆయనన్నట్లేం ఉద్యోగంచేయనక్కర్లేదు గదా? ఆస్తమానూ ఇంట్లో కూర్చుని వేళకింత భోంచేసి గదిలో ఆ అందమైన సింహాసనంమీదనుండాల్సి రాంయిగా ఆకోచించుకోవచ్చుగదా! సొంత పూళ్లోనే సంవత్సరానికో దిక్కుమాలిన వూరు బదిలీకానక్కర్లేదు గదా! ఇవన్నీ నాకా క్షణంలో గుర్తుకొచ్చి, ఆయన మీద అసూయ కలిగింది. మా సుబ్బరామయ్య చెప్పినట్టు మనలో దాక్కున్న 'పెద్దవ మనిషి'కి తిక్కపుట్టినప్పుడు దారుణంగా ఆలోచిస్తాట్ట! అని ఇదేనేమో!

మీ రిద్దరూ కూడా ఈ మధ్య చక్కగా రాసేస్తున్నారు" అన్నారాయన. కొంచెంకుడుట పడ్డాను. అప్పుడు వారి ఆరోగ్య విషయం అడిగేసు. దాని కాయన చాలా తేలిగ్గా నవ్వేశారు.

"బయా మార్‌రైట్" అన్నాడు.

వారి రచనలు నేను చాలా చిన్నతనం నుంచీ చదివేసు. రచనల పరంగా నాకు చాలా ఇష్టమైన వాళ్ళలోవారొకరు. సుందరీ సుబ్బారావు. నల్లజర్ల రోడ్డు. నుచిత్ర ప్రణయం గురించి నేను మాట్లాడేను.

అప్పుడాయన నా కథలు కొన్నిటి గురించి గొప్పగా మెచ్చుకొన్నాడు.

నేను అతి చిన్నవాడిని. వారు రచనా వ్యాసంగం ప్రారంభించిన క్షణాన్ని నేనింకా జ్ఞప్తికి తెచ్చుకుంటాను. ఆ రోజుల్లో నే వుండి వుగటాను. వారొక సహోన్నత శిఖరం! నాలాటి కథకులకు ఓదారి చూపుతున్న మార్గదర్శి. వారి ప్రతి మాటలోనూ పొగరు నున్నది. మర్యాదా మంచీ వున్నాయి. మాట్లాడటం ఒక కళ అనే పాఠమూ వున్నది.

మాటల్లో ఆయన అనుభవాలు కొన్ని దొర్లేయి. మచ్చుకి ఒకటి చెప్తాను.

పేరేమో గుర్తులేదుగాని. తణుకు దగ్గిర ఒక చిన్నవూళ్లో ఒక గొప్ప ధనవంతుడున్నాడు. కేవలం సాహితీరంగాన్ని ఉద్ధరించే నిమిత్తం ఆయన అవతరించేశన్న నిండొకటి ప్రచారములోనూ వున్నది. రచయితగా అప్పుడప్పుడే గమనింపబడుతూన్న శ్రీ తిలక్ వారిని కలుసుకోవలసిన అవసరమొకటి ఏర్పడింది. ఆ శ్రీవారికి తిలక్‌ని 'రచయితగా' పరిచయం చేశారు. తిలక్ మిత్రులెవరో, శ్రీవారు వారిదగ్గరున్న పుస్తకాన్ని ఒకటికి రెండుమాట్లు తిరగేసి అన్నారుట.

"మీరు బాబూ! నాకీ పుస్తకంలో తప్పులూ పొరపాటులూ యింత వరకూ పరిచయం లేదు. నువ్వేదో రచయితవంటున్నాడీయన. మంచిదేకానీ 'నేను మీకు తెలుసా?' అని ఎవర్నీ ఎప్పుడూ అడగబాకు, అవాటా"ని.

శ్రీవారి చేతిలో వున్న ఆ పుస్తకం ఒకానొక రైల్వే గైడుట!

కావాలని తాం సంఘటనని మాకు చెప్పి మమ్మల్ని హెచ్చరించేశు. ఆయన చేసిన హెచ్చరికలోగల నిజాన్ని గ్రహించి అశ్చర్యపోయేను.

"ఒక మంచినవల మీరువ్రాయగా చదవాలని వుంది మాస్టారూ!" అన్నాను పొరపడగా. అప్పుడాయన కొంచెం సేపు మవునంగావుండి తర్వాత జవాబు చెప్పేసు. అది విని ఆయన చేసే రచనల్లో ఆయనను గల నిన్నియారిటీని తెలుసుకుని మురిసిపోయేసు. పూర్వం. ఆయనో నవల ప్రారంభించి ఒక చోట మరి రాయడం మానుకున్నారట. ఆ నవల్లో ఒక పాత్ర ఉత్తరదేశంలోని ఒక పుణ్యక్షేత్రాన్ని దర్శించే నిమిత్తం వెళ్ళవలసి వుంటుంది. ఇది తప్పని సరిగా రాయాలి. కానీ, అప్పటికాయన ఆ పుణ్యక్షేత్రాన్ని చూడేసు. చూడని దాని గురించి రాయమనే దన్న కారణంగా - అక్కడికో ఆ నవల్ని ఆసంపూర్ణంగానే వుంచేశారుట.

చేతులు రెండూ జోడించేశాను 'దరి మీరా ఇదే అంశాన్ని ఓ రచనలో ప్రవేశపెట్టి ఆయన అభినందనని పొందగలిగేసు.)

శ్రీ ఆదివిష్ణు

రెండు గంటలు రెండు నిమిషాల్లా గడిచేయి. కొన్ని అర్జంటు పనులు టుండటం మూలంగా ఆ రాత్రి వారింట భోజనం చేసే యోగ్యత మాకు లేకపోయింది. పరోసారి రెప్పుడైనా వొచ్చి రెండు రోజులు పాటు వారికి 'అతిథి'గా వుండమని అడిగేసు. కానీ నా దురదృష్టం కొద్దీ వారికి నేను 'అతిథి' కాలేకపోయాను.

* * *

మాటూరొచ్చేసిందర్వాత, అప్పుడప్పుడూ తిలక్‌గారిగురించి నా మిత్రులకి చెప్తూండేవాడిని. ఆయన దగ్గిర్నుంచి వొచ్చే ప్రతి ఉత్తరపూళ్లోనూ వాళ్ళను చూపుకుంటూండేవాడిని. భమిడిపాటి జగన్నాథరావు. సింగరాజు రావు చంద్రమూర్తి మొన్నమొన్నటివరకూ తిలక్‌గారి ఆరోగ్యం గురించి అనుసంధానమే వున్నాడు. వారు ఆనారోగ్యంగా వున్నట్టు నేను గ్రహించలేకపోయేను.

ఆ తర్వాత తిలక్‌గారు చాలా తడవలు బెజవాడకి వొచ్చారు. వారొచ్చినప్పుడు మేమిద్దరం ఒక గంటైనా సరదాగా మాటాడుకునేవారము.

ఓసారి ఆ సుకుమార రాజకుమారుడు బెజవాడలో ఓ హోటల్లుంచి మా ఆఫీసుకి ఫోన్ చేశారు. ఆకాశవాణికి వెళ్ళాలి, రేపు రమ్మని. ఆఫీసులో పర్మిషను పెట్టి హోటలుకి వెళ్ళాను. వారు నాకోసమే ఎదురుచూస్తున్నట్టు కౌంటర్‌దగ్గిర నించున్నారు. మే మిద్దరమూ ఆకాశవాణికి వెళ్ళేము. సాహిత్యసంధిని కార్యక్రమం నిమిత్తం వారి స్వీయకవిత రికార్డుచేసేముందు ఆక్కడ తిరిగేకాక్లు. వారి బొయిట్రీలో ఒక చిన్న మాటని సవరించవలసిందిగా కోరేడు. సవరించండు' అన్నారాయన నిర్భరంగా' చివరికి ఆయన కోరిక ప్రకారంగానే రికార్డయింది. బయటకొచ్చి 'చెక్కు' తీసుకుని రిక్షా ఎక్కేమ.

లీలామహల్లో ఇంగ్లీషు సినిమా (హెలియస్ కాబోలు) కి వెళదామన్నాడు. సరేనన్నాను, కాని, రిక్షా లీలామహల్‌వేపు వెళ్ళలేదు. తిన్నగా వారు దిగిన హోటలు దగ్గిరాగింది.

"మనం సినిమాకి వెళదామను కున్నాం గదండీ!" అన్నాను.

"ఇప్పుడెవరు కావన్నారండీ! మా ఆవిడ గూడా నావెంట వొచ్చింది. మనం మ్యూగ్రం కలిసి వెడదాం" అన్నాడు.

నేను మొహమాట పడ్డాను. నేను రాలేక పోతున్నందుకుక్షమించవలసిందిగా కోరిఆధ్రి గదికి చేరుకున్నాను. గదిలోసిగరెట్లు కాలుస్తో తిలక్‌గారి 'దాంపత్యం' గురించి కాసేపాలోచించేను. తిలక్‌గారబ్బాయి అప్పట్లో గుంటూరులో మెడిసన్ చదువుతున్నాడు తిలక్‌గారమ్మాయి గుంటూరు ఉమన్స్ కాలేజీలో చదువుతుంటోంది. తిలక్‌గారి వయస్సెంతో నేను ఖచ్చితంగా చెప్పలేను. కాని, ఆ వయస్సులో వారు, వారి శ్రీమతితో పాటు బెజవాడకి వొచ్చి సినీమాలు చూస్తారనే విషయం గుర్తుకొచ్చినప్పుడు వారి 'పీకాపతి కథ,నా మనసులో తియ్యగా మెదిలింది. 'ఏమన్న పుణ్యఫలితమో. తః ఈ జీవితాన్ని ఎంత రమ్యంగా గడుపుతున్నారు మీరు' అనుకున్నాను.

బెజవాడ ఆఫీసులో ప్రతి శనివారం మేమంతా శ్రీ వేంకటేశ్వరస్వామివారి పూజ చేస్తుండేవాళ్ళం. ఓ శనివారం నేను స్వామికి

(మిగతా 4 వ పేజీలో)

నాలుగుంపూలహేమ్యం

బంగారు వంటిది. మేహాము, నిక్కాక నిస్సత్తువను హరించి బలమును, రక్త వృద్ధిని కలిగించును. 20 తు. డబ్బీ రు. 4-00.

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం, హరించి, శక్తిగా వికేతనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-50. పోస్టేజి రు. 1-30. మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం.

పి.సి.ఎ. ఆండ్ కో: ఆయుర్వేదసమాజం, పెరిదేసి, నెల్లూరు జిల్లా.

ఎత్తు పెరగండి

(2" నుంచి 6" వరకు గ్యారంటీ)

మీరు ఎత్తు పెరగాలనిపుంటే ప్రపంచ ప్రసిద్ధి చెందిన హైటెక్స్ వాడండి. స్త్రీ, పురుషులు

ముక్తి

(5 వ పేజీ తరువాయి)

వుంటే చూసి సంతోషిద్దాడు ఎంతగా అనుకున్నారు..." అంటూ చీరె కొంగుతో కళ్ళొత్తు కున్నది.

ముసల్మమ్మ హీనస్వరంతో "నువ్వసలే బలహీనంగా వున్నావు... ఎందుకొయాన పడతావు...? పూచుకో..." అంటున్నది.

వెంకటాద్రి అప్పారావు వంక చూశాడు, అప్పారావు తలవంచుకున్నాడు. ఏమీ అనలు పలకలేదు.

వెంకటాద్రి నిట్టూర్చి "ఇన్నాళ్ళూ నీదంతా కుర్రతనంలెమ్మనుకున్నాను. కాని, యిప్పుడిక కష్టం... మేము కాలానుకుంటే నువ్వు చాలా మారాలి... ఈ గడప తొక్కడలుచుకుంటే ఈ సావాసాలూ, పనులూ మానెయ్యి..." అన్నాడు.

అప్పారావు ఉక్రోషంతో "మానేసి యిక్కడ ఏంతినను?" అని అడిగాడు. 'అనగూడని మాట అంటున్నానే' అనే అనుమానం కలిగింది. కాని తొందరలో నోరు జారిపోయింది.

చంద్రమ్మ మండిపడుతూ "మేము వస్తు లుండటం లేదులే, బంగారు తండ్రీ... కలిగిన దాంతో కలో, గంజో తాగుతూనే వున్నాము. నీకున్నట్టు జేబునిండా పాపపు సొమ్ము లేదు. నీకున్నట్టు అడ్డగాడిదలతో స్నేహమూ లేదు. హోటళ్లు, సినిమాలు, జూదాలూ లేకపోయినా సుఖంగానే వున్నాం. కష్టపడి తెచ్చుకున్నది తింటున్నాం..." అన్నది.

ఒక్కక్షణంలో "ఎంత లేనివాళ్లమయినా మాకు పొద్దుమాకే సరికి నిశ్చింతగా నిద్ర పడుతున్నది, తెల్లవారేసరికి హాయిగా మెలుకువ వస్తున్నది." అన్నది సణుగుతున్నట్లు.

అప్పారావు రుమాలు విసురుకుంటూ పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ బయటికి వెళ్ళి పోయాడు,

చంద్రమ్మ వినుగుతో "ఛీ! పో దరిద్రుడా! మీకుబరగతైనట్టు... "అన్నది. కొంచెం దూరంలో తడితెప్పక్కన నిలబడివుండి అంతావిన్న వరహాలు కళ్ళలో ఆకారణంగా నీళ్ళు నిలిచాయి.

* * *

అప్పారావు నేరుగా రాజమ్మ యింటికి వెళ్ళాడు. అప్పటికి పొద్దుగూకు తున్నది. అతనికి, ముందుగా వంటలో తెల్లపిరికట్టుకుని నిలబడివున్న రాజమ్మ కనిపించింది. దానితో అతనినడక వేగం మందగించింది. రాజమ్మ చేతులు తట్టి పిలుస్తూ "రావయ్యా" అన్నది.

అతడు నెమ్మదిగా మెట్లెక్కి వంటలోకి వెళ్లాడు. రాజమ్మ అతన్ని మురిపెంగా చూస్తూ "లోపలికి వెళ్ళవయ్యా రంగనాయకి వుంది..." అన్నది మళ్ళీ.

అతడు లోపలికి వెళ్ళేసరికి రంగనాయకి అద్దంముందు నిలబడివుంది. అద్దంలో అప్పారావు కనిపించగానే ఆమె చూసి నవ్వుతూ "వరిమీదనో అలిగినట్టున్నావే..." అన్నది.

అప్పారావు "అదేమిటి? అట్లా ఎందుకను కున్నావు?" అని అడిగాడు.

ఆమె కొంచెం చూస్తూ "కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంటే, మరేమనుకోవాలి? నీ వాలకం అంతా చెబుతున్నదిలే. ఏ మిటి సంగతి;" అని అడిగింది.

అప్పారావు ఢమఢమలాడుతూ కూర్చుని చేతులలో మొహం కప్పుకుని "నామనసేమీ బాగులేదు...." అన్నాడు.

ఇంతలో రాజమ్మ గుమ్మం దగ్గరికి వచ్చి నిలబడి రంగనాయకి వంక చూసి నవ్వుతూ, "ఏమంటున్నాడు, కథానాయకుడు." అని అడిగింది.

రంగనాయకి "ఏమీ చెప్పలేదు మరి. కారణం లేకుండా అప్పుడప్పుడలా బాధ పడి పోతూ వుంటాడు. కాస్సేపు ఒంటరిగా కూర్చొనిస్తేసరి. ఏమీ వుండదు." అన్నది.

రాజమ్మ వెనక నిలబడి ఈ సంభాషణ అంతా వింటున్నది. కాబోలు బాబూరావు పెద్దగా నవ్వి "ఖుంద్రుకు వొస్తూ"ఏమిటయ్యా: రాకెట్‌లాటి కుర్రాడివి. నీకు మనసు బాగుండ పోవడం ఏమిటీ? అబ్బే! బొత్తిగా బాగులేదు. ఏదోఒకటి ఆలోచించాలి, అన్నట్టు నాగదిలోకి వస్తావూ? కూర్చుందాం" అన్నాడు;

అప్పారావు రంగనాయకి వంక చూశాడు. ఆమె చూపులతో వారించ బోయిందికాని! నీ బుద్ధి లేదు, ఆటా. యిటూవున్న రాజమ్మనూ బాబూరావునూ మళ్ళ పెట్టి చూపులతో "వాడ్డ"ని సైగచేసే సాహసంలేక ఆమె కళ్ళుబాల్చుకుని శిలాప్రతిమలా నిలబడి పోయింది,

అప్పారావు రుమాలు విదిలిస్తూ లేచి నిలబడ్డాడు. బాబూరావు అతని భుజంమీద చెయ్యి వేసి నడిపించుకుపోతూ "చూడు అప్పారావ్! యీ మనసనేది వున్నదే, యిది చాలా డేంజరస్...దాన్ని ఉండి ఉండి నోరునొక్కి అణిచిపెడుతూ వుండాలి. లేకపోతే అది మనసు చాలా చిరాకు కలిగిస్తూ వుంటుంది" అన్నాడు.

అప్పారావు ఏమీ మాట్లాడుతున్నట్లే బాబూరావు అతన్ని ఒక లోపలి గదిలోకి తీసుకు వెళ్ళాడు అక్కడ అడుగున్న గిలీబులున్న పొట్టి సోఫాలున్నాయి. ఒకటల్లపుంది. సోఫాల మధ్య ఒక టీపాయ్ వుంది.

బాబూరావు ఏదో మాట్లాడుతూనే ఆలమారులోంచి ఒకసీసా రెండు తళతళ లాడే గ్లాసుగ్లాసులూ తీసి టీపాయ్‌మీద వుంచాడు. తర్వాత తాపుబాగా కూర్చుని ఎవరినో కేకవేసి పిలిచి "సోడాలు పట్టుకురావ్" అనిచెప్పి పంపించాడు,

అప్పారావు! తలవంచుకొని కూర్చుని వింటున్నాడు. "బాబూ నీవు మళ్ళీ నీలాంటి మిత్రవాడు బాగుపడ్డ అనుకుంటా పొడుకుని పుంతవలసింది పోయి, యిప్పటి నుంచీ "దనలు బాగులేదు..." అంటూ మిలుగూ హార్యోగం చాలా అన్యాయం... అసలు ఇది సీతప్పు కాదులే, ఎప్పుడు ఇదేమాట్లాడుకోవాలనుకుంటే..."అంటూ సామాన్యుడు కాదులే. అన్నికళలలోనూ ఆరితేరినవాడు," అన్నది.

అప్పారావు తలఎత్తి "ఏం? అతనికేం తక్కువనీ. అంతతేలికగామాట్లాడుతున్నావు" అని అడిగాడు.

ఆమె హేళనగా" అవునుమరి ఏం తక్కువ? అట్లాంటి వాళ్లకు ఏదీతక్కువకాదు హాయిగా వున్నట్లే కనిపిస్తాడు. కాని నీకువాడి అసలురంగుతెలిస్తేఅట్లామాట్లాడవు...వీడేమో అడ్డమైన తిరుగుళ్లూ తిరిగి తాగి యిక్కడికి వొచ్చినదే ప్రతికొత్త అపిల్లలోనూ కాలం గడిపి పోతాడు. ఇంట్లో మాత్రం భార్యమీద అంతులేని అనుమానం. అదొకటి నొకసారి చూశాను. పాపం పరమసాధ్వి ఏదో పిల్లల తల్లి ... ఆమె నీకుర్రకుట్ట నవ్వుతూ హింసిస్తూ వుంటాడు. ఆమె కనిపిస్తే మొదిలిన, పీకికి అనుమానం వస్తుంది. ఎవరితోనో ఒకరితో రంకులు కట్టి, పుట్టికొట్టి ఏడిపిస్తూ వుంటాడు. ఆ తిరుగుడు పోకుండపోతే..." అంటూ ప్రేమ్ నిండింది.

అంతలో రాజమ్మ గుమ్మంలో నిలబడి "రంగనాయకీ! నువ్విక్కడున్నావా? ప్యాసింజరొచ్చాడు రాయి..." అనుంటింది.

రంగనాయకి లేచి నిమ్మార్చి "రాలు పు వాచ్చింనిగా... తుమ్మెద... ఆ జీవితమో ఎంతగా క్షోభపడి పోతున్నాడో వాపం... పెళ్ళిపడ్తాను పనులో," అంటూ లేచివెళ్ళి పోయింది.

అప్పారావు కిటికీలోనుంచి బయటికి చూస్తూ కూర్చుండి పోయాడు. ఎండు కోకళ్ళు చెమర్చాయి. ఆతడు కన్నుమూయనుని సద్దుకుని పడుకున్నాడు. అంతలోనే ఆతనికి నిద్రపట్టింది.

* * *

వీధివెంబడవున్న బడిముందు చేతిలోపగిలిన పలకతో కారట్లాడుతున్న ఆనిరొగాణ్ణి చూశాడు చిట్టిబాబు. వాడికి హుషా అదే వయసుంటుంది. ముక్కు గోదావరిజిల్లా పటకాలవలా నిరతరం కారుతూనే వుంటుం దేమో, క్షణక్షణానికీ మోచేత్తోనూ, పొక్కా చివర తోనూ ముక్కు తుడుచు కుంటూ వుంటాడు. వాడప్పుడు తొడుక్కునివున్న పొక్కా బాగా మానివుంది. వాళ్ళ అమ్మ కూలబమ్మకుని జీవిస్తూ వుంటుంది. ఆమె భర్తకు పిచ్చిపుట్టి రెండేళ్లక్రితమే చెప్పా చెయ్యకుండా దేశాల మీద పారిపోయాడు. భర్త ఎక్కడికి పోయాడో ఏమయినాడో కూడా తెలియని స్థితిలో ఆమె కాలం వెళ్ళబుచ్చుకున్నది. అంతకుపూర్వం ఆత డెక్కడెక్కడో పనిచేసి యింట్లోకి కావలసినవన్నీ తెచ్చిపెడుతూ వుండగా ఏ కొంచెమో సుఖపడింది. అంతే... తర్వాత ఆతను దేశాల పాలైపోవడంతో ఆమె స్థితి నరకప్రాయమై పోయింది. తనకూ కుర్రవాడికీ జరుగుబాటు కావడమే బ్రహ్మప్రకయమైపోయింది. కొత్త లలో పొరుగునున్న చింతాలూ, మరెవరో పుణ్యాత్ములూ సాయపడ్డారు. కాని కలకాలం అది సాగదుకదా? అందువల్ల ఆమె వీధి వీధికీ తిరిగి కూరలమ్ముకుని నాలుగుడబ్బులు చేసుకోవడం ప్రారంభించింది. వీధిబడి మేష్టరును బతిమాలుకుని కుర్రవాడికి నాలుగు అక్షరం ముక్కలు నేర్పమని ప్రాధేయపడితే ఆయనజాలితో"సరేనన్నాడు, ఆమె రోజూ కూరలబుట్ట పెట్టుకుని తిరిగి వెళ్ళేటప్పుడు స్కూలుకు కారంపేసి యింటికి పోతున్న పంతులును పలకరించి తన బిడ్డను గురించిన మంచి చెడ్డలు కనుక్కుని వెళుతూ వుంటుంది.

వాడికాళ్ళ బట్టి ఎగ్గొట్టి ఎక్కడెక్కడ తిరిగాడో ఏమో దురి వది నిముషాల్లో స్కూలు వాదిలో వెడతారనగా అక్కడికి చేరుకున్నాడు బయట తడితెప్పక్కన నీళ్లలో నిలబడ్డాడు.

అంతలో బిల బిల లాడుకూ పిల్లలందరూ వలకలూ, పుస్తకాలతో బయటికి పరుగుత్తుకు రావడం ప్రారంభించారు. ఒకరితో ఒకడు ఏమిటేమిటో మాట్లాడుకుంటూ అరుచు కుంటూ తారిపోయేలోగానూ పైకి లాక్కుంటూ రావచేస్తూ యిళ్ళకు తిరిగివోతున్నారందరూ.

చిట్టిబాబు వాణ్ణి కనుచూస్తాడు. "ఏరా బడికి రాలేదేం?" అని అడిగాడు.

వాడు గర్వంగా నవ్వుతూ లాగు జేబులో చేతినివుంచి గలగల లాడించాడు. బిళ్లేడు గోలీల గలగల శబ్దం చెవులకు వినిపించే సరికి చిట్టిబాబు ముగ్ధుడై "అరే అన్నిగోలీలెక్కడ గెల్చావురా?" అని అడిగాడు కుతూహలంతో.

అనిరొగాడు ఒక పెద్ద రాజకుమారుడి కుండవలసిన తీవ్ర ప్రదర్శిస్తూ నవ్వుతూ "ఏంటను కున్నావ్ మరి! అక్కడ వొంతెన లేదూ! దానికింద రోజూ దనకంటె చిన్న వాళ్ళు ఆడుగో పోతున్నదే కోటిగాడు. ఆంతంత చిన్నపిల్లలు ఆడుకూ వుంటారు. ఇవాళ అక్కడికి వెళ్లి నిలబడితే నన్నూ ఆటలోకి రమ్మన్నాడు. 'దెబ్బగోలీ' ఆడాము, టపటపా రాల్చి పోరేశాను. పాపం! వాళ్ళందరూ డబ్బుంపెట్టి వెళ్ళిపోయారు" అని చెప్పాడు.

వాడిజేబులో ఏమిటో కదులుతున్నది. చిట్టిబాబు యింటిముందు నిలబడి "అదేటీ జేబులో?" అని అడిగాడు.

వాడు ఆటాయిటూచూసి "మాపెంటనా?" అంటూ పైకివచ్చి జాగ్రత్తగా జేబులోఉంచి చిన్న కప్పుపిల్లలను రెంటిని తీసి చూపించాడు. వాటి రెంటినీ ఎక్కడ పట్టుకున్నాడో ఏమో; చిట్టిబాబు కళ్లు పెద్దవి చేసుకొని ఆశ్చర్యంగా చూశాడు. వాడు మళ్ళీ రెంటినీ జేబులో పెట్టుకోబోయి వుండగా వెనకనుంచి ఆప్పుడే వచ్చిన వెంకటాద్రి వాడి భుజం పట్టుకుని "ఏమిట్రా అది!" అని అడిగాడు, అనిరొగాడు వొంగి పారిపోబోయి వీలుపడక నిలబడి పోయాడు. చంద్రమ్మకూడా లోపలి నుంచి "ఏమిటది!" అంటూ బయటికి వచ్చింది.

"జేబులో ఏమిటిరాఅది!" అని మళ్ళీ అడిగాడు వెంకటాద్రి.

అనిరొగాడు నెమ్మదిగా జేబులో చెయ్యి పెట్టి రెండు కప్పుపిల్లలనూ బయటికి తీసి చూపించాడు, వెంకటాద్రి "అరి నీబుద్ధి బంగారంగానూఇవేమిపనులూ! తుమపుకోబని బడికి పంపిస్తే యివా మీరు చేసేపనులు... దాటిలెయ్యి వాటిని..." అన్నాడు.

(సశేషం)

నేటి పాకిస్తాన్

(3 వ పేజీ తరువాయి)

మేనేజ్‌మెంటు కార్మికులలో కొందరికి ఇళ్ళు ఇచ్చింది. మని పరిస్థితులను క్రేడ్‌యూనియను కనుక్కుంటూ వుంది.

దాని. ఆ పట్టణంలోనే ప్రైవేట్ యాజమాన్యంలోవున్న ఒకగ్లాసు ఫ్యాక్టరీ వుంది. అప్పటి పరిస్థితులన్నీ ఏ యూనియనీవో, కార్మికుల సంఘమో నిర్ణయించలేక ఆలస్యం పాలవ్వటమే మాత్రం కలేదు. భగ భగ మండుతున్న కొలిమిలు చల్లబడ్డ సిద్ధకాగుడు పనిచేస్తూ దమం పూర్తి ఎంతో దాగ అనిపిస్తుంది. ఫ్యాక్టరీలో వుండవలసినవాడు గంలేక పరిగెత్తి వచ్చాడు. లోపలా కార్మికవాడలుంది. దాని, దానిని ఎక్కడుంచి పెట్టేదీ యాజమాన్యానికి తెలుసు.

1959 నాటి ఘాసంస్కరణ చట్టం గురించి ఏమీ అనకపోవ్వాం. పెద్దవు టుమి కలిగి వుండటమంటూ అది పరిమితం చేస్తూంద్రన్నారు. అయితే పెద్ద పెద్ద భూస్వాములు విశేష పలుకుబడి కలిగే వున్నారు. పట్టి వ్యాపారులతో కలిసి వారు రైదుర్ని ఆర్థిక పరాధీనతలో గట్టిగా ఆణచి వుంచారు. వీరు రైతాంగం పరిస్థితులను దక్కుబరచాలనే ప్రయత్నప్రయత్నాలనుచూస్తూనుబ్బుపడుతున్నారు. దీనిని గురించి పత్రికలలోనూ తెగ వ్రాస్తూన్నారు. ఇహ రంగానూ మాట్లాడు తున్నారు.

నిజమే. పాకిస్తాన్ ప్రజల జీవితంలో ఎన్నెన్నో కష్టాలున్నాయి. పాకిస్తాను. ఇండియాల మధ్యలేగిన సామరస్య సంఘర్షణ బాగా కష్టజీవుల పరిస్థితిని మరింత కష్టతరం చేసింది. న్యూఢిల్లీ, పార్టిషన్ మొదలయిన సామాజిక అవసరాలకోసం చెప్పుకుపడిన పోట్లకొలది రూపాయలు యుద్ధానికి వ్యయమయ్యాయి. యుద్ధవర్యలు జరిగిన ప్రదేశాల లోని 5-6 లక్షల మంది ఎంతో నష్టపడ్డారు. ఇక్షు ధ్వంసమయాయి, పైరు పొలాలు నాశనమయాయి. పశువులు చచ్చిపోయాయి, రహదారులు తెగిపోయాయి.

యుద్ధ క్వాలలు అర్థివీయబడినాయి. పాకిస్తానీ, భారతీయ ప్రభుత్వాధినేతల పరిజ్ఞానానికి విజయం లభించింది. రెండు దేశాలు శాంతి పరిస్థితులలో ఆర్థిక సాంస్కృతాభివృద్ధి ప్రణాళికలను సాగించుకొనేటందుకు తగిన అవకాశం లభించింది. "యుద్ధం ఎన్నో రోజులు జరగలేదు. అద్భుతమే..." నని పాకిస్తానీయులు పెక్కుమంది అన్నారు, తాష్కెంటు ఒప్పందంమీద సంతకాలుజరిగి. రెండుదేశాలమధ్యనున్నవివాదాస్పద విషయాలనుశాంతియుతంగాపరిష్కరించు కొనేటందుకు మార్గం ఏర్పడిందని వారు సంతోషించారు. పాకిస్తానులో కూడ, భారతదేశంలో లాగనే రెండు దేశాల మధ్య శాంత పరిస్థితులు ఏర్పడడం ఇష్టంలేని వాళ్ళున్నారు. వాళ్ళు అల్లరి చేస్తూనే వున్నారు. కాని. అత్యధిక జన సామాన్యం మాత్రం సంతోషిస్తున్నారు.

శ్రీ అయూబ్‌ఖాన్ తమ ఇటీవలి పుణ్యాలలో శాంతియుత పునర్నిర్మాణమూ, జాతీయార్థిక వ్యవస్థను బలపరచుకోవడమూ, ప్రజల జీవన స్థాయిని పెంచడమూ, పాకిస్తాన్ ప్రధాన గమ్యమని చెప్తూందన్నాడ్ని విదేశీయ పరిశీలకులు గమనించారు.

తాను శాంతిని కోరుతున్నాననీ, అన్ని దేశాలతో శాంతియుత సంబంధాలు వృద్ధి పరచుకొనగోరుతున్నాననీ, 1954 జెనీవా ఒప్పందాను గుణంగా వియత్నాం సమస్య పరిష్కారం జాగోచుకున్నాననీ పాకిస్తానీ ప్రభుత్వం ప్రకటించింది. ఇంతో చైనాలో సాగిస్తున్న దురాక్రమణ తర్వాతను అమెరికాను పాకిస్తాను బలపరచడం జరగలేదు. పాకిస్తానీ ప్రజలు వియత్నామలో అమెరికా దురాక్రమణను ఖండిస్తున్నారు. కరాచీ, ఢాకా, లాహోర్ మొదలయిన నగరాలలో ఇటీవల జరిగిన ప్రదర్శనలు, సమావేశాలలో పాకిస్తానీలు అమెరికనుజోక్యం దాడులను ఖండించారు.

పాకిస్తానులోని రాజకీయ జీవితంలో ఒక ప్రత్యేక లక్షణంవుంది. సోవియటు యూనియన్‌లోనూ, ఇతర సోషల్టిస్టు దేశాలలోనూ మండిగా, విస్తృతంగా ఇదుగు పొదుగు సంబంధాలను విస్తరింప చేస్తూంది. దేశంలోని ప్రధాన వ్యాపార సంస్థలూ ప్రజాసేవకమూ దానిని గురించే చర్చిస్తున్నారు, పత్రికలలో అదే వ్రాస్తున్నారు.

సోవియట్ మంత్రివర్గ ప్రథమ ఉపాధ్యక్షుడు కె. టి. మజురోవ్ నాయకత్వాన సోవియట్ పార్లమెంటరీ వర్గం కొద్ది కాలం క్రితం వచ్చినప్పుడు పాకిస్తాను వారికి హృదయపూర్వక స్వాగతం ఇచ్చింది. వారు శ్రీ అయూబ్‌ఖాన్‌తో, ఇతర ప్రభుత్వ ప్రధాన నాయకులతో, దేశ నాయకులతో, పార్లమెంటు నాయకులతో, ప్రజాతంత్ర సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. ఆ సంభాషణలలో ఇరుదేశాల మధ్య సంబంధాలను వృద్ధిపరచుకోవడం, అంతర్జాతీయ సమస్యలూనుంచి అనేక సమస్యలు చర్చకు వచ్చాయి.

ఆ ప్రతినిధివర్గం దేశంలో చాలమారం తిరిగింది, యూనివర్సిటీలో, ఇటీవలనే ఏర్పడిన పాకిస్తాన్ - సోవియట్ సాంస్కృతిక సంబంధాల సంస్థలో బహిరంగ సభలలో మాట్లాడింది. పాకిస్తాన్ - ఇండియాల మధ్య ఘర్షణను శాంతియుతంగా పరిష్కరించేటందుకు చొరవతీసుకొని, తాష్కెంటు సమావేశాన్ని ఏర్పరచినందుకు సోవియట్ యూనియన్‌కు పాకిస్తానీయులు ఎంతో కృతజ్ఞతను తెలిపారు.

సుప్రీం సోవియట్ ప్రతినిధులు కలుసుకున్నవారిలో అధికభాగం రెండు దేశాలమధ్య వాణిజ్య సంబంధాల అభివృద్ధిని కోరారు. లాహోర్, కరాచీ,ఢాకాలలోనివాణిజ్యపారిశ్రామిక సంస్థలలో వ్యాపారస్థులు సోవియట్‌తో వాణిజ్య సంబంధాలు పెరుగుతే పాకిస్తాను కాతీయార్థిక వ్యవస్థ ఇంకా బలమవుతుందని స్పష్టంగా అన్నారు. సోషలిస్టు దేశాలతో ఆర్థిక సంబంధాలను పెంచుకొనేటందుకు ప్రభుత్వ వార్తాసేవకును నెలకొల్పాలని వ్యాపారస్థులు అభిలషిస్తున్నట్లు ఇటీవల పత్రికలు వ్రాస్తున్నాయి.

విద్యా, విజ్ఞాన, కళా రంగాలలో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవలసిన అవసరాన్ని గురించి విజ్ఞాన, సాంస్కృతిక రంగాలకు సంబంధించినవారు సోవియటు పార్లమెంటరీ ప్రతినిధివర్గం తోటి సమావేశాలలో ముచ్చటించారు. సోవియటు యూనియను సాంస్కృతిక, సాంకేతిక, విజ్ఞాన రంగాలలో బాగా పురోగతి సాధించి వున్నదనీ, అందుచేతనే పాకిస్తాను ఆసక్తంతో సంబంధాలు పెంచుకోవాలనీ, సోవియటు అనుభవాలను తెలుసుకోవాలనీ కోరుకున్నదని. పెషావరు యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఆలీ అన్నారు.

సోవియటు పాకిస్తానుల ఎర్ర ఇరుగు పొరుగు సత్సంబంధాలు నెలకొనడానికి తోడుగటు ప్రతినిధివర్గం రాక దాని కార్యక్రమాన్ని అభిశాన ప్రతినిధులూ, ప్రత్యేక సంస్థల ప్రతినిధులూ అభిప్రాయము తెలిపారు. అదే విషయాన్ని పత్రికలూ వ్రాశాయి.

సోవియట్ యూనియన్‌లోని జీవితం గురించి ఇటీవలనే పాకిస్తానీ పత్రికలు విశేష వివరణ ప్రాయత్నం ప్రారంభించాయి. ఇటీవల జరిగిన 23 వ పార్టీ మహాసభలు గురించీ, దాని తీర్మానం గురించీ పాకిస్తాను ప్రజలకు తెలుసు. పుస్తకాలలోనూ, పాఠ్యాలలోనూ, రాజకీయ సాహిత్యంతో సహా సోవియటు ప్రచురణలను అమ్మకానికి ఇంగ్లీషు భాషలో వస్తున్న సోవియట్ పత్రికలను, ఇక్కడ, బెంగాలీ భాషలో ప్రచురిస్తున్న సోవియటు పుస్తకాలనూ చదువుతుంటూ పాకిస్తానీలు తమంతా కనిపిస్తున్నారు.

కరాచీలోని సోవియటు సాంస్కృతిక కేంద్రం రాత్రులలో బహుజన సమర్థులతో పుంటూంది. కార్మికులు, విద్యార్థులు, పేదవడిన ప్రజా నాయకులూ, రాజకీయ నాయకులూ ఇక్కడ కు వస్తున్నారు. కొందరు రష్యనుభాష నేర్చుకొంటుంటే, కొందరు సోవియటు పత్రికలూ, పుస్తకాలూ చదువుతుంటారు. కొందరు సోవియటు యూనియను మనుగురించిన పుస్తకాలు వింటూంటారు. ఇక్కడ నిత్యం సోవియట్ చిత్రాలు ప్రదర్శింపబడుతుంటాయి.

పాకిస్తానీ ప్రజలు శాంతి ఎంతో ఇష్టమైనదీ, ఆస్వాయపడుతుననీను. అన్ని దేశాలతో ఆర్థిక, వాణిజ్య సహకారం నెరపాలనీవారు కోరుకున్నారు. ఆదేశంలో పర్యటిస్తూ, అక్కడి ప్రజలతో మమ్మిటిలిచి నప్పుడు ఎవరికైనా కనబడేది అదే.

ప్రావ్దా, జూన్ 23.

సానుభూతి

(5 వ పేజీ తరువాయి)

చేసే పూరిపాకను ప్రతిపలంగా పుచ్చుకొని ఎవరికో రికమెండ్ చేసి జిల్లా సరిహద్దులోని కొండప్రాంతాలలోనున్న ఓపరిపక్వహైస్కూల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగం ఇప్పించాడు,

మాష్టారుగారూ! అతిశయాలు ఉద్యోగంలో చేరేందు కిచ్చిన గడువు నేటి సాయంత్రం 12 గంటలకల్లా పూర్తవుతుంది. ఈ లోపలనే నా ఉద్యోగంలో జాయినవకపోతే అది నాకు దక్కుతుంది. లేకుంటే ఇన్ని కష్టాలలో ఎంతో ప్రయత్నం మీద పొందిన ఆ ఉద్యోగం కాస్తా పోయి, నేను, నా చిన్న సోదరులు, పెళ్ళి తెచ్చిన చెల్లెలు, వర్షి ఘోర నరక మనుభవించాల్సి వస్తుంది. బస్తాండ్రీ బయలుదేరేముందువరకూ ఎన్నో ప్రయత్నాలు చేశాను. కానీ నేను ఉద్యోగంలో చేరవలసిన స్కూల్ ఉన్న గ్రామానికయ్యే బస్ ఛార్జీ అను రూపాయల నలభై పైసలు లభించ లేదు. నేను మిమ్మల్ని అతి దీనంగా యాచిస్తున్నాను. నామీద దయవలచి ఆ పూరిపరహా నేను "క్రీనా" ప్రయాణించుటకు అనుమతించవలయును. లేపు నాకు జీవం అందనట్లే మూడింతలుగా మీకు చెల్లిస్తాను. ఈ నా నాథ ఇందరికో చెప్పలేను అలా చెప్పడం భావ్యం గూడా కాదు తలచి ముందుగానే ఇలా రాగితం మీద దీన్ని వ్రాసుంచు తున్నాను. నా అర్జీ దీనితో జతపర్చాను చూడండి. మీరు నాకు ఒక్క సహాయం చేశారంటే జన్మాంతం కృతజ్ఞుడగా ఉంటాను.

శలవు

ఇట్లు

"మీ దయాభిక్షకోరే రాపూరి గోపాలరావు"

వేదాంతిలా తనలో తాను సణుక్కున్నాడు కండక్టర్.

ఏమిటీ నిరుద్యోగసమస్య? ఎమిటీ నీరసపాలు! వీటికి పరిష్కారమే లేదా? రోజురోజుకూ అధికమవుతున్న ఈ సమస్యలను పరిష్కరించలేని ఈ ప్రజాశాక లెందుకు? ఈ ప్రభుత్వమెందుకు? ఓట్లకోసం ప్రజల కాళ్ళవద్దకు వచ్చినప్పుడు యిచ్చిన వాగ్దానాలను ఉపన్యాసాలలో చేసే బాసలను మరవట మేనా ఈ రాజకీయనాయకుల లక్ష్యం. సోషలిజం స్థాపించేయుకు రేయింబవళ్ళు కృషి చేస్తున్నామని చెప్పే మంత్రులు చేసేపని ఏమిటి? అహాయక ప్రజలను బోడుకొనాక్షి మోసగాళ్ళకు బలి పెట్టుబడిదారులకు వారి మాటలను సులభతరం చేయడమేనా?

ఇలాగే ఆలోచించిన కడుపుతో ఒకనాడు తన ఆవేదన వెళ్ళబెట్టాడు.

"మిస్టర్ రాజారావు! నీకు లోకానుభవం తక్కువ. నీ కెన్ని ఉత్తమాశయాలున్నా సంఘం ఎప్పుడూ నీకొరకు తను మారదు, నీవే సంఘం కొరకు మారాలి, అది చూసిందా బాటపై నడవాలి."

"అలా అని జబ్బు సయంచేయకపోగా అధికంచేసే ఈ మందులను ఎన్నాళ్ళని ప్రజలను మోసంచేస్తూ, అమ్మ పంటాయసార్. నా అత్మంతకంగీకరించదు."

"పెద్ద కమ్యూనిస్టులా మాట్లాడుతున్నావే నీ ఆశయాలు నీ కిన్నం పెట్టా యా. "యిమ్యునీ"లో యూనివర్సిటీకంటా వచ్చిన వచ్చావు. నీ డిగ్రీ నీకు ఉద్యోగం చేకూర్చిందా? ఏదోలే పాపం తెలిసిన వాడు గదా అన్న దరిదాపునే వదినను అన్న బిడ్డలను పోషించలేక పత మత పడుతున్నావని జాలిపడి ఈమాత్రం బ్రతుకు చెడుకు చూస్తే నన్నే నిందిస్తున్నావా ఇదే సరయ్యా నీ ఆశయాలు అర్థం."

"అయినవానికి కాకావికి కమ్యూనిస్టులు" అంటూ రేమిటి సార్ మీరు, అన్యాయాన్ని ఆరికట్టాలనేగదా కమ్యూనిస్టులూ! అందరికీ ఉద్యోగం చూపించాలి, అక్రమ సంపాదన హరించాలి అంటే వంపుప్రోహులూ! కోటంతా గొప్పులూ వాటికి చేయించుకొని 30 రూపాయలిస్తూ నాపై ఆలిపలవానినిచెప్పే మీరు ఈ సంఘపు నిర్మాణ కర్తలలో ఒకడు మాగోటి నుండా సంఘాన్ని గురించిన పొగడ్తలు అన్యాయాన్ని గురించిన సమర్థనగాక పరేం వస్తాయి లేండి. నా ఆత్మకి ద్రోహం చేసుకుంటూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడే ఈ పందులను నేనమ్ము లేను సార్."

"మరోసారి ఆలోచించుకో. ఏ ఆశయాలతో నువ్వీ ఉద్యోగం వదలిపోతున్నావో, ఏవరిని రక్షించాలనే ఆశయంతో నువ్వీ పని చేయలేనన్నావో అ నీ ఆశయాలకు అవాయకులైన నీ వదిన నీ అన్నదిక్కులను బలి చేయాల్సి వస్తుంది. అయినా నీకే మో యీ అక్రమాలను అరికట్టేందుకు నియమింపబడిన అధికార్లు ఏదో పనం చెల్లించే తృణమో పణమో పుచ్చుకొని మన జోలికి రాకున్నారు గదా. వారే అంగీకరించగా నీదీ నాదీ ఏం పోయింది"

'అధికార్లందరూ మీరను కున్నంతనీచులు లంచగొండులు గాదు, మీదగ్గర లంచం పుచ్చుకున్న ఆ కొద్దిమంది ఉద్యోగులకు అధికార్లకు కాలమే శిక్ష విధిస్తుంది. నాతల్లి లాంటి వదినా బిడ్డలూ నేనూ మలమల మాడి చనిపోయినా పరవాలేదు. నేనుమాత్రమీ ఉద్యోగం చేయలేను"

అంతే.బయటకొచ్చేశారుతను. "కేశవరాం అండ్‌సన్సు మెడికల్ ఫార్మసీ." నుంచి.

చాలా చోట్లు తిరగాడు, తను కానీ నిజాయితీకి భంగంరాని ఉద్యోగం లభించలేదు. అనాథ పందులషాపు ఓనరన్నట్లు తన ఆశయాలు అన్నంపెట్టలేక "అమ్మా ఆకలి అమ్మా బువ్వ" అంటూ తన అన్న అబుకొడుకు వదిలిపోయాడు. ఉద్యోగంమీద ఆశ వదులుకుని రిక్షాపట్లాడుతను. ఓనాడు రౌడీలు వారిసుంచి ఓ అమ్మాయిని కాపాడినందుకు ఆమె నాన్న కృతజ్ఞతగా ఈ కండక్టర్ ఉద్యోగం ఇప్పించాడు తనకు.

గతాన్ని తలచుకున్న రాజారావుకు కండ్ల నుండి నీరు వచ్చింది. అనాటి అతని పేరికం ఇంకా మదిలో మొదులుతూ నాట్యం చేస్తూంది. కండ్లు తుడుచుకొని గోపాల్ రావు వంక చూశాడు.

ఈ బాధలకు అంతేలేదా? ఇక ఈ దీన జనులకు సుఖశ్రేలేదా? చిరకాలం తపకరీరాలతో క్రమించి రక్తాన్నీ చెమటనూ ధారపోసి లంచాలు రూపాయలుగా హార్పి యజమానుల సంపదను నానాటికీ అభివృద్ధి చేయుచనేనా వివాత దీళ్ళనుమటుకు ప్రాసింది! అందుకేనా నీళ్లు జన్మించింది! కాదు ఈ ఆక్రమణ నశించాలి. చైతన్యం రావాలి. మొన్న తను అంటుకోసం వివిధ వ్యక్తుల రక్తంలోని ఎఱ్ఱకణాల్ని తీసుకొని వాటిని వేరొక వ్యక్తి (Blood Serum)లోకి ఎక్కించారు. ఎర్ర బీలా అనుకరణకొత్తకటిఅకుర్కొని, వీటికొని (Agglutination) పోయాయి. కాని రెండింటిలో మాత్రం అలాజరగలేదు. తప్పిన్నంగా ఆ ఎఱ్ఱకణాలు. సీరమ్‌లోని ఎఱ్ఱకణాలతోకలిసి మామూలుగాఉండిపోయాయి. సంపూర్ణారోగ్యం గల వ్యక్తి యొక్క 'సీరమ్'లో గూడా ఎఱ్ఱకణాలు గడ్డకట్టు శక్తియన్న విషయం తేలింది. ఇది మొదటి సారిగా "హార్లాండ్‌స్టీనర్ ఒక వ్యాసంలో తన రక్త పరిశోధనలలోనొక్కొన్ని ముఖ్యాంశాల్ని వివరించాడు.

ఈ వ్యాసమే "రక్త సరఫరా" పద్ధతిపై అధికమంగా అభిప్రాయాన్ని చూర్చిపేసింది.

సంపూర్ణ ఆరోగ్యంగల 22 మంది రక్తం పరీక్ష చేయబడింది. వాళ్ళ 'బ్లడ్ సీ